## :: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (03.01.2021)

### (రాగం : బృందావని - గానం : శ్రీ కె. సరస్వతీ ప్రసాద్)

**01.** పల్లవి : వీడివో అల విజయ రాఘవుడు ।
పొడిమి కొలువున పొదలీ చెలియా ॥ ॥ వీడివో ॥

**02.** చరణం : రాముడు లోకాభిరాముడు గుణ ।
ధాముడ సురులకు దమనుడు ।
తామర కన్నుల దశరథ తనయుడు ।
మోమున నవ్వీ మొక్కవె చెలియా ॥ ॥ వీడివో ॥

**03.** చరణం : కోదండధరుడు గురుకిరీట పతి ।
పోదిగసురముని పూజితుడు ।
ఆదిమపురుషుడు అంబుద వర్ణుడు ।
నీదెస చూపులు నించీ చెలియా ॥ ॥ వీడివో ॥

**04.** చరణం : రావణాంతకుడు రాజశేఖరుడు ।
శ్రీ వేంకటగిరి సీతాపతి ।
వావిలిపాటిలో వరమూర్తి తానై ।
వోవరి గొలువున నున్నాడే చెలియా ॥ ॥ వీడివో ॥

\- - -